| 1. | Total income from continuing operations | **6,675.75** | 6,312.87 | 5,569.64 | **12,988.62** | 14,219.27 | 42,557.34 |
| 2. | Net profit for the period (before tax, exceptional and extraordinary items) from continuing operations | **4730.58** | 5272.66 | 3349.02 | **10003.24** | 8427.03 | 33350.70 |
| 3. | Net profit for the period before tax (after exceptional and extraordinary items) from continuing operations | **4976.76** | 5624.31 | 3249.05 | **10601.07** | 9547.15 | 34651.13 |
| 4. | Net profit for the period after tax (after exceptional and extraordinary items) from continuing operations | **3535.88** | 4385.20 | 2228.95 | **7921.08** | 7601.43 | 27958.79 |
| 5. | Net profit for the period after tax (after exceptional and extraordinary items) from discontinued operations | **514.23** | (345.33) | (825.88) | **168.90** | 116056.17 | 124235.91 |
| 6. | Net profit for the period after tax (after exceptional and extraordinary items) from continuing and discontinued operations | **4050.11** | 4039.87 | 1403.07 | **8089.98** | 123657.60 | 152194.70 |
| 7. | Total comprehensive income for the period [comprising profit for the period (after tax) and other comprehensive Income (after tax)] | **3794.19** | 3863.08 | 4471.12 | **7657.27** | 127007.94 | 161694.08 |
| 8. | Paid up equity share capital (Face value of ₹ 2/- each) | **991.45** | 991.45 | 991.45 | **991.45** | 991.45 | 991.45 |
| 9. | Reserves i.e. other equity (Annualised) | - | - | - | | | 3,13,302.40 |
| 10. | Earnings per share (₹ 2/- each) (for continuing operations) Basic and Diluted (₹) | **7.13** | 8.85 | 4.50 | **15.98** | 15.33 | 56.40 |
| 11. | Earnings per share (₹ 2/- each) (for discontinued operations) Basic and Diluted (₹) | **1.04** | (0.70) | (1.67) | **0.34** | 234.11 | 250.61 |
| 12. | Earnings per share for continuing and discontinued operations Basic and Diluted (₹) | **8.17** | 8.15 | 2.83 | **16.32** | 249.44 | 307.01 |

**Summarised Standalone unaudited financial performance of the Company is as under :**

| S. No. | Particulars | Quarter Ended (Unaudited) | | | Half Year Ended (Unaudited) | | Year Ended (Audited) |
|---|---|---|---|---|---|---|---|
| | | Sept 30, 2026 | June 30, 2026 | Sept 30, 2025 | Sept 30, 2026 | Sept 30, 2025 | March 31, 2026 |
| 1. | Total income from continuing operations | **6032.24** | 5683.10 | 4531.20 | **11715.34** | 9616.14 | 28375.04 |
| 2. | Profit before tax from continuing operations | **4136.69** | 4650.47 | 3726.25 | **8787.16** | 7859.02 | 24396.19 |
| 3. | Profit after tax from continuing operations | **2843.13** | 3556.10 | 2750.84 | **6399.23** | 6058.30 | 17970.81 |
| 4. | Profit /(Loss) after tax from discontinued operations | **514.23** | (345.33) | (178.40) | **168.90** | 117213.77 | 126613.73 |
| 5. | Profit after tax from continuing operations and discontinued operations | **3357.36** | 3210.77 | 2572.44 | **6568.13** | 123272.07 | 144584.54 |
| 6. | Paid up equity share capital (Face value of ₹ 2/- each) | **991.45** | 991.45 | 991.45 | **991.45** | 991.45 | 991.45 |
| 7. | Reserves i.e. other equity (Annualised) | - | - | - | | | 2,16,389.43 |
| 8. | Earnings per share (₹ 2/- each) (for continuing operations) Basic and Diluted (₹) | **5.74** | 7.17 | 5.55 | **12.91** | 12.22 | 36.25 |
| 9. | Earnings per share ( ₹ 2/- each) (for discontinued operations) Basic and Diluted (₹) | **1.04** | (0.70) | (0.36) | **0.34** | 236.45 | 255.41 |
| 10. | Earnings per share for continuing and discontinued operations Basic and Diluted (₹) | **6.78** | 6.47 | 5.19 | **13.25** | 248.67 | 291.66 |

**Note:** The above is an extract of the detailed format of the consolidated and standalone financial results for the quarter and the half year ended Sept 30, 2026 filed with the Stock Exchanges under Regulation 33 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results is available on the Stock Exchanges website i.e.,www.bseindia.com, www.nseindia.com and also on Company's website www.goclcorp.com.

**By Order of the Board**
**For GOCL Corporation Limited**
**Sd/-**
**Ravi Jain**
**Whole Time Director and Chief Financial Officer**
**DIN : 09184688**

**Place:** Hyderabad
**Date:** October 19, 2026

• ELECTRONICS • REALTY
HINDUJA GROUP

# జాతీయ సరస్ మేళాలో రూ.2.74 కోట్ల వ్యాపారం

- ఒక్కరోజే రూ.కోటి విలువైన ఉత్పత్తుల విక్రయం
- మేళాకు 60 వేల మందికి పైగా సందర్శకులు

**అమరావతి, ఆంధ్రప్రభ** :విజయవాడ నగరంలోని పున్నమి ఘాట్‌లో నిర్వహిస్తున్న జాతీయ సారస్ మేళా-2026లో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు విశేష ఆదరణ లభిస్తోంది. అక్టోబర్ 13 నుంచి 31 వరకు జరుగుతున్న ఈ మేళాలో ఇప్పటివరకు రూ.2.74 కోట్ల విలువైన 1.13 లక్షల ఉత్పత్తులు విక్రయమయ్యాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా సంఘాలు రూపొందించిన ఉత్పత్తులకు వినియోగ దారుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. అక్టోబర్ 18న ఒక్కరోజే రూ.కోటి విలువైన 39,690 ఉత్పత్తులు విక్రయించగా, 60 వేలకు పైగా సందర్శకులు మేళాను సందర్శించారు. ఒక్కరోజులోనే భారీ స్థాయిలో అమ్మకాలు జరగడం మేళాకు లభిస్తున్న ఆదరణను చాటిచెబుతోంది. మహిళలు తయారు చేసిన హస్తకళా వస్తువులు, ఇతర ఉత్పత్తులకు మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్‌కు ఈ విక్రయాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లోని స్వయం సహాయక సంఘాల మహిళలకు తమ ఉత్పత్తులను విస్తృతంగా ప్రదర్శించి, విక్రయించేందుకు జాతీయ సారస్ మేళా మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. మధ్యవర్తులపై ఆధారపడకుండా వినియోగదారులకు నేరుగా ఉత్పత్తులను చేరువ చేయడంతో పాటు మహిళా పారిశ్రామికవేత్తల వ్యాపార నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ మేళా దోహదపడుతోంది. గ్రామీణ మహిళలకు అదన పు ఆదాయ మార్గాలను అందించడం, వారి ఆర్థిక స్వావలంబనను బలోపేతం చేయడం, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు మార్కెట్ విస్తరించడం వంటి లక్ష్యాలతో జాతీయ సారస్ మేళా కీలక వేదికగా నిలుస్తోంది. మేళాకు లభిస్తున్న విశేష స్పందన గ్రామీణ జీవనోపాధుల అభివృద్ధికి, మహిళా సాధికారతకు ప్రోత్సాహాన్నిస్తోంది.

# ఆర్టీసీ పరిరక్షణకు 22, 23న నల్లబ్యాడ్జీలతో నిరసనలు

- 26న భవిష్యత్ కార్యాచరణపై ప్రకటన
- ఆర్టీసీ జేఏసీ కన్వీనర్లు, కో-కన్వీనర్లు వెల్లడి
- విద్యుత్ బస్సుల ప్రైవేటు టెండర్లు రద్దు చేయాలని డిమాండ్

**అమరావతి, ఆంధ్రప్రభ** : ఆర్టీసీ మనుగడకు, ఉద్యోగుల ఉపాధి భద్రతకు ముప్పుగా మారే 1450 విద్యుత్ బస్సుల ప్రైవేటు టెండర్లను వెంటనే రద్దు చేయాలని ఆర్టీసీ జేఏసీ కన్వీనర్లు వై. శ్రీనివాసరావు, పలిశెట్టి దామోదరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 22, 23 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై శాంతియుతంగా నిరసన తెలియజేయాలని జేఏసీ నేతలు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 29 డిపోల్లో జీసీసీ విధానంలో ప్రైవేటు సంస్థలకు విద్యుత్ బస్సుల నిర్వహణ అప్పగించటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.గతంలో జేఏసీకి ఇచ్చిన హామీలకు విరుద్ధంగా ఏకపక్షంగా టెండర్లు పిలవడాన్ని తీవ్రంగా ఖండించారు. విద్యుత్ బస్సులకు తాము వ్యతిరేకం కాదని, వాటిని ఆర్టీసీయే కొనుగోలు చేసి సొంత సిబ్బందితో నిర్వహించాలని కోరారు. ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటుకు అప్పగించకుండా, 15 వేల ఖాళీ పోస్టులను భర్తీ చేసి, మూసివేసిన నాలుగు డిపోలను పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం, యాజమాన్యం టెండర్లను రద్దు చేసి జేఏసీతో చర్చించాలని కో-కన్వీనర్లు పి.వి. రమణారెడ్డి, జి.వి. నరసయ్య, సి.హెచ్. సుందరయ్య, కట్టా సుబ్రహ్మణ్యం, ఎస్.వి. శేషగిరిరావు, వై.ఎస్. రావు, కె. సూర్యప్రకాశరావు, డి. మాల్యాద్రి కోరారు.ఈ నెల 26న విజయవాడలో జేఏసీ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని వారు స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో డిజిటల్ జోరు!



- ఓటరు మొబైల్ స్క్రీన్‌పైనే రాజకీయ సందడి
- సోషల్ మీడియానే ప్రధాన అస్త్రం
- ప్రచార గడువు కొన్ని రోజుల మాత్రమే
- ఇంటింటి ప్రచారానికి ప్రత్యామ్నాయంగా డిజిటల్ వ్యూహాలు
- వాట్సాప్ సందేశాలు.. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్.. ఫేస్‌బుక్ లైవ్‌లు
- ఓటర్లను చేరుకునేందుకు అభ్యర్థుల కొత్త ఎత్తుగడలు

**అమరావతి, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు ఇంటింటి ప్రచారం, వీధి సమావేశాలు, ర్యాలీలు, కరపత్రాల పంపిణీతో హోరెత్తిన ఎన్నికల సందడి ఇప్పుడు డిజిటల్ వేదికలకు విస్తరిస్తోంది. అభ్యర్థుల ప్రచార రథాలు వీధుల్లో తిరుగుతుంటే.. మరోవైపు వారి ప్రచార సందేశాలు ఓటర్ల చేతుల్లోని స్మార్ట్‌ఫోన్లలో ప్రత్యక్షమవుతున్నాయి. వాట్సాప్ నుంచి ఇన్‌స్టాగ్రామ్ వరకు, ఫేస్‌బుక్ నుంచి ఎక్స్ వరకు సామాజిక మాధ్యమాలన్నీ ఎన్నికల ప్రచారానికి వేదికలుగా మారుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ మందిని చేరుకోవాలనే లక్ష్యంతో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం డిజిటల్ ప్రచారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. నామినేషన్ల ఘట్టం ముగియడంతో మున్సిపల్ ఎన్నికల పోరు క్షేత్రస్థాయిలో వేడెక్కుతోంది. ప్రచారానికి పరిమిత సమయం ఉండటం, రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అభ్యర్థులు ప్రత్యామ్నాయ ప్రచార మార్గాలపై దృష్టి సారిస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలవడం, తమ హామీలను వివరించడం, సమస్యలను తెలుసుకోవడం సమయంతో కూడుకున్న పని. వర్షాలు కురిస్తే ఈ ప్రచారానికి మరింత ఆటంకం ఏర్పడే అవకాశం ఉంది. దీంతో సంప్రదాయ ప్రచారంతోపాటు డిజిటల్ మాధ్యమాలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఒకే సందేశాన్ని వందలాది మందికి క్షణాల్లో చేరవేయడం, అభ్యర్థి వివరాలను వీడియోలు, చిత్రాల రూపంలో ప్రజలకు అందించడం, ప్రచార కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం వంటి సౌకర్యాలు డిజిటల్ ప్రచారానికి ప్రాధాన్యం పెంచుతున్నాయి. ఓటర్ల మొబైల్ స్క్రీన్‌పై పదేపదే కనిపిస్తూ తమ గుర్తును, హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అభ్యర్థులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.



**వాట్సాప్ గ్రూపుల నుంచి డిజిటల్ కరపత్రాల వరకు**

స్థానిక ఎన్నికల ప్రచారంలో వాట్సాప్ కీలక పాత్ర పోషిస్తోంది. డివిజన్ల వారీగా ఓటర్లను చేరుకునేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయి. వీధులు, కాలనీల వారీగా గ్రూపులు ఏర్పాటు చేసి అభ్యర్థుల పరిచయం, ఎన్నికల గుర్తు, స్థానిక సమస్యలపై వారి అభిప్రాయాలు, గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాల వివరాలను పంపిస్తున్నారు. సంప్రదాయ కరపత్రాల స్థానంలో డిజిటల్ పాంప్లెట్లు, చిన్న వీడియోలు, పోస్టర్లు సందడి చేస్తున్నాయి. అభ్యర్థుల స్వరంతో రూపొందించిన ఆడియో సందేశాలు కూడా ప్రచారంలో భాగమవుతున్నాయి. చదవడం కష్టమైన వారికి, వీడియోలు చూడటానికి వీలులేని వారికి సందేశాలను వినిపించేలా ఈ విధానాన్ని వినియోగిస్తున్నారు. అయితే వ్యక్తిగత ఫోన్ నంబర్ల వినియోగంలో గోప్యతను గౌరవించడం, అనుమతి లేకుండా వరుస సందేశాలతో ఇబ్బంది కలిగించకపోవడం కూడా ముఖ్యమే.

**యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు రీల్స్.. లైవ్‌లు**

కొత్తగా ఓటు హక్కు పొందిన యువతను చేరుకునేందుకు అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో ప్రత్యేక ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకర్షణీయమైన రీల్స్, షార్ట్ వీడియోలు, ఫేస్‌బుక్‌లో లైవ్ సెషన్లు, వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా తమ ప్రచారాన్ని విస్తరిస్తున్నారు. స్థానిక రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలపై వీడియోలు రూపొందించి తమ ప్రణాళికలను వివరిస్తున్నారు. యువతకు చేరువయ్యేలా ట్రెండింగ్ సంగీతం, సృజనాత్మక దృశ్యాలు, సంక్షిప్త సందేశాలను ఉపయోగిస్తున్నారు. సామాజిక మాధ్యమాలు ప్రచారానికే కాకుండా రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలకు కూడా వేదికలవుతున్నాయి. ప్రత్యర్థులపై ఆరోపణలు చేస్తూ పోస్టులు పెట్టడం, పాత వీడియోలను మళ్లీ ప్రచారంలోకి తీసుకురావడం, తమకు అనుకూలమైన సందేశాలను విస్తృతంగా పంచుకోవడం కనిపిస్తోంది. అయితే వైరల్‌గా మారిన ప్రతి సమాచారం నిజమని భావించలేని పరిస్థితి ఉంది. ధ్రువీకరించని వార్తలు, మార్ఫింగ్ చేసిన చిత్రాలు, తప్పుదారి పట్టించే వీడియోలు ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేసే ప్రమాదం ఉంది.

**డిజిటల్ ప్రచారానికి పరిమితులూ ఉన్నాయి**

సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం వేగంగా సాగుతున్నప్పటికీ, అది నేరుగా ప్రజలను కలిసే ప్రచారానికి పూర్తిస్థాయి ప్రత్యామ్నాయం కాలేదు. స్మార్ట్‌ఫోన్ వినియోగం తక్కువగా ఉన్నవారు, ఇంటర్నెట్ సౌకర్యం లేనివారు, డిజిటల్ సందేశాలను సులభంగా అర్థం చేసుకోలేని ఓటర్లను చేరుకోవడానికి ప్రత్యక్ష ప్రచారం అవసరమే. అంతేకాకుండా, ఆన్‌లైన్‌లో ఇచ్చే హామీలను క్షేత్రస్థాయిలో ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానాలతో అనుసంధానించాల్సి ఉంటుంది. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో డిజిటల్ మాధ్యమాల ప్రాధాన్యం స్పష్టంగా పెరుగుతోంది.

తక్కువ సమయంలో ఎక్కువ మందికి చేరువ కావడం, ప్రచార సమాచారాన్ని వేగంగా పంచుకోవడం అభ్యర్థులకు అనుకూలంగా మారుతున్నాయి. అయితే ప్రచార సందేశాల్లో వాస్తవాలు, పారదర్శకత, ఓటర్ల గోప్యతకు ప్రాధాన్యం ఇవ్వడం అవసరం. వీధుల్లో అభ్యర్థుల సందడి.. ఫోన్లలో ప్రచార సందేశాల హోరు.. ఈ రెండింటి మధ్య సాగుతున్న ఎన్నికల పోరులో ఓటర్లు మాత్రం హామీలను పరిశీలించి, వాస్తవాలను బేరీజు వేసుకుని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# ఆర్‌అండ్‌బీ పనులతో యువతకు ఉపాధి

- నైపుణ్యాభివృద్ధితో ఉద్యోగాలు, స్వయం ఉపాధికి అవకాశాలు
- డ్రోన్లు, డిజిటల్ పరిజ్ఞానంతో కొత్త దారులు
- ఉపాధితో పాటు.. యువతకు ఆర్థిక స్వావలంబన
- భూసర్వే నుంచి నాణ్యత పరీక్షల వరకు.. స్వయం ఉపాధికీ అవకాశాలు

**అమరావతి, ఆంధ్రప్రభ:**రాష్ట్రంలో రహదారులు, వంతెనలు, ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను యువత ఉపాధితో అనుసంధానించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రోడ్లు-భవనాల (ఆర్‌అండ్‌బీ) శాఖ ఆధ్వర్యంలో చేపట్టే నిర్మాణ పనుల్లో భూసర్వే, నాణ్యత పరీక్షలు, పనుల పర్యవేక్షణ, ఆధునిక సాంకేతిక సేవలకు శిక్షణ పొందిన యువతకు అవకాశాలు కల్పించే దిశగా కార్యాచరణ రూపొందిస్తోంది. రహదారుల నిర్మాణం కేవలం తారు వేయడం లేదా గుంతల మరమ్మతులకు మాత్రమే పరిమితం కాదని, భూసర్వే, నిర్మాణ రూపకల్పన, నాణ్యత నియంత్రణ, యంత్రాల నిర్వహణ, రహదారి భద్రత, సాంకేతిక పర్యవేక్షణ వంటి అనేక రంగాల్లో నైపుణ్యం కలిగిన సిబ్బందికి డిమాండ్ పెరుగుతోందని అధికారులు పేర్కొంటున్నారు. సివిల్ ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులకు ఈ రంగంలో మంచి అవకాశాలు లభించే అవకాశం ఉంది. రహదారుల స్థితి అంచనా, నిర్మాణ పనుల పర్యవేక్షణ, గుంతల గుర్తింపు, డిజిటల్ మ్యాపింగ్, జియోస్పేషియల్ సమాచార సేకరణలో డ్రోన్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రభుత్వం వినియోగిస్తోంది. దీంతో డ్రోన్ సర్వే, డిజిటల్ మ్యాపింగ్, డేటా విశ్లేషణలో శిక్షణ పొందిన యువతకు కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి.

**చిన్న వ్యాపారాలకు ఊతం**

నిర్మాణ సామగ్రి సరఫరా, యంత్రాల నిర్వహణ, రహదారి సూచికలు, భద్రతా పరికరాల ఏర్పాటు, రోడ్డు మార్కింగ్ వంటి సేవల ద్వారా యువత స్వయం ఉపాధి అవకాశాలను కూడా పొందవచ్చు. ప్రభుత్వ పనులకు సంబంధించిన టెండర్లు, నాణ్యత ప్రమాణాలు, నమోదు విధానాలపై అవగాహన కల్పిం చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టే యోచనలో ప్రభుత్వం ఉంది.

నైపుణ్య శిక్షణతో పాటు నిర్మాణ సంస్థల్లో క్షేత్రస్థాయి అనుభవం కల్పించడంపై ప్రభు త్వం దృష్టిసారిస్తోంది. శిక్షణ పూర్తిచేసిన యువతకు ఉద్యోగ సమాచారం అందించడం, నిర్మాణ సంస్థలతో అనుసంధానం కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచాలని భావిస్తోంది. ప్రతి జిల్లాలో జరుగుతున్న రహదారులు, వంతెనలు, భవనాల నిర్మాణ పనులకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు రూపొందించనున్నారు. శిక్షణ పొందిన వారిలో ఎంతమందికి ఉద్యోగాలు, ఎంతమంది స్వయం ఉపాధి పొందారనే అంశాలపై కూడా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# మణిపూర్‌లో మళ్లీ రక్తపాతం

- ఇద్దరు మృతి.. నలుగురికి గాయాలు
- మరో ముగ్గురు అదృశ్యం.. సీఎం నివాసం వద్ద నిరసన

**గువాహటి:** మణిపూర్‌లో మరోసారి హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. సోమవారం ఉదయం అనుమానిత మిలిటెంట్లు జరిపిన దాడిలో మెయితీ సామాజిక వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనకు నిరసనగా స్థానికులు మృతదేహాలను ఇంఫాల్‌లోని బాబుపారా ప్రాంతంలో ఉన్న ముఖ్యమంత్రి అధికారిక నివాసం ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు టియర్ గ్యాస్ షెల్స్ ప్రయోగించి నిరసనకారులను చెదరగొట్టారు. అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకుని ఆసుపత్రికి తరలించారు. ఘటన జరిగిన సమయంలో ముఖ్యమంత్రి యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ తన నివాసంలో ఉన్నారా లేదా అన్నది వెంటనే తెలియరాలేదు. మెయితీ ఆధిక్యం ఉన్న ఇంఫాల్ ఈస్ట్ జిల్లా, కుకీ ఆధిక్యం ఉన్న కాంగ్‌పోక్పి జిల్లా సరిహద్దు సమీపంలో ఈ దాడి జరిగినట్లు సమాచారం. మొత్తం 16 మంది కట్టెల సేకరణ కోసం కొండ ప్రాంతానికి వెళ్లగా, అనుమానిత మిలిటెంట్లు వారిపై దాడి చేసినట్లు నివేదికలు వెల్లడించాయి. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మరో నలుగురు గాయపడ్డారు. ముగ్గురు వ్యక్తులు కనిపించకుండా పోయినట్లు సమాచారం.


## GOCL CORPORATION LIMITED

CIN - L24292AP1961PLC126081
Registered Office: Plot No. 63-66, AIE Industrial Park, Pedagantyada, Gajuwaka,Visakhapatnam - 530044, Andhra Pradesh.
Corporate Office: URJA HEIGHTS, 2nd Floor, D. No.7-1-21/A/201, Sy No.341/1, Raj Bhavan Road, Begumpet, Hyderabad - 500016.
Website: www.goclcorp.com | Email: info@goclcorp.com | Tel: 040-23810671/9

**సెప్టెంబరు 30, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరం కొరకు ఆడిట్ చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక యొక్క సారాంశం**

(₹ లక్షలలో)

| క్ర సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం (ఆడిట్ చేయనివి) | | | ముగిసిన అర్ధసంవత్సరం (ఆడిట్ చేయనివి) | | ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|---|---|
| | | సెప్టెంబర్ 30.2026 | జూన్ 30.2026 | సెప్టెంబర్ 30.2025 | సెప్టెంబర్ 30.2026 | సెప్టెంబర్ 30.2025 | మార్చి 31.2026 |
| 1. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 6,675.75 | 6,312.87 | 5,569.64 | 12,988.62 | 14,219.27 | 42,557.34 |
| 2. | నికర లాభం కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు) | 4730.58 | 5272.66 | 3349.02 | 10003.24 | 8427.03 | 33350.70 |
| 3. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తర్వాత) | 4976.76 | 5624.31 | 3249.05 | 10601.07 | 9547.15 | 34651.13 |
| 4. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) | 3535.88 | 4385.20 | 2228.95 | 7921.08 | 7601.43 | 27958.79 |
| 5. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) | 514.23 | (345.33) | (825.88) | 168.90 | 116056.17 | 124235.91 |
| 6. | నిలిపివేసిన కార్యకలాపాల నుండి నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) | 4050.11 | 4039.87 | 1403.07 | 8089.98 | 123657.60 | 152194.70 |
| 7. | కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల నుండి మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి (పన్ను తరువాత) లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది) | 3794.19 | 3863.08 | 4471.12 | 7657.27 | 127007.94 | 161694.08 |
| 8. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున) | 991.45 | 991.45 | 991.45 | 991.45 | 991.45 | 991.45 |
| 9. | రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షీకరించబడినవి) | - | - | - | | | 3,13,302.40 |
| 10. | ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 7.13 | 8.85 | 4.50 | 15.98 | 15.33 | 56.40 |
| 11. | ప్రతి వాటా ఆర్జనలు (₹ 2/- చొప్పున) (నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 1.04 | (0.70) | (1.67) | 0.34 | 234.11 | 250.61 |
| 12. | ప్రతి వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 8.17 | 8.15 | 2.83 | 16.32 | 249.44 | 307.01 |

కంపెనీ యొక్క సమ్మరైజ్డ్ స్టాండ్ అలోన్ ఆడిట్ చేయని ఆర్థిక నిర్వహణ దిగువ విధంగా ఉన్నది :

| క్ర సం. | వివరాలు | ముగిసిన త్రైమాసికం (ఆడిట్ చేయనివి) | | | ముగిసిన అర్ధసంవత్సరం (ఆడిట్ చేయనివి) | | ముగిసిన సంవత్సరం (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|---|---|
| | | సెప్టెంబర్ 30.2026 | జూన్ 30.2026 | సెప్టెంబర్ 30.2025 | సెప్టెంబర్ 30.2026 | సెప్టెంబర్ 30.2025 | మార్చి 31.2026 |
| 1. | కొనసాగుతున్న కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 6032.24 | 5683.10 | 4531.20 | 11715.34 | 9616.14 | 28375.04 |
| 2. | పన్నుకు ముందు లాభం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 4136.69 | 4650.47 | 3726.25 | 8787.16 | 7859.02 | 24396.19 |
| 3. | పన్ను తరువాత లాభం కొనసాగుతున్న కార్యకలాపాల నుండి | 2843.13 | 3556.10 | 2750.84 | 6399.23 | 6058.30 | 17970.81 |
| 4. | లాభం/(నష్టం) పన్ను తరువాత నిలిపివేసిన కార్యకలాపాల నుండి | 514.23 | (345.33) | (178.40) | 168.90 | 117213.77 | 126613.73 |
| 5. | పన్ను తరువాత లాభం కొనసాగుతున్న కార్యకలాపాలు మరియు నిలిపి వేసిన కార్యకలాపాల నుండి | 3357.36 | 3210.77 | 2572.44 | 6568.13 | 123272.07 | 144584.54 |
| 6. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున) | 991.45 | 991.45 | 991.45 | 991.45 | 991.45 | 991.45 |
| 7. | రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షీకరించబడినవి) | - | - | - | | | 2,16,389.43 |
| 8. | ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 5.74 | 7.17 | 5.55 | 12.91 | 12.22 | 36.25 |
| 9. | ప్రతి వాటా ఆర్జనలు (₹ 2/- చొప్పున) (నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 1.04 | (0.70) | (0.36) | 0.34 | 236.45 | 255.41 |
| 10. | ప్రతి వాటా ఆర్జనలు కొనసాగుతున్న మరియు నిలిపివేయబడిన కార్యకలాపాల కొరకు బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 6.78 | 6.47 | 5.19 | 13.25 | 248.67 | 291.66 |

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన సెప్టెంబరు 30, 2026తో ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరం కొరకు కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.goclcorp.com పై కూడా అందుబాటులో కలవు.

బోర్డు ఉత్తర్వు మేరకు
జిఓసిఎల్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- రవి జైన్
పూర్తికాలపు డైరెక్టర్ మరియు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్
డిఐఎన్: 09184688

ప్రదేశము : హైదరాబాద్
తేది : అక్టోబర్ 19, 2026

• ELECTRONICS • REALTY
HINDUJA GROUP


# ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు

- జాతీయ సరస్ ఆజీవిక మేళాలో అవగాహన కల్పించిన ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి సొసైటీ




**అమరావతి, ఆంధ్రప్రభ** : మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆహార శుద్ధి రంగంలో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి సొసైటీ (ఏపీఎఫ్‌పీఎస్) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. విజయవాడలోని పున్నమి ఘాట్‌లో ఈనెల 13 నుంచి 31 వరకు జరుగు తున్న జాతీయ సారస్ ఆజీవిక మేళా-2026లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి సొసైటీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మేళాలో పాల్గొంది. ఆహార శుద్ధి రంగంలో అందుబాటులో ఉన్న వ్యాపార అవకాశాలను వివరించడంతో పాటు, పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, పథకాలు, సహాయ కార్యక్రమాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ విభాగాల సమన్వయ ప్రాంగణంలో ప్రత్యేక సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసింది.ఈ సమాచార కేంద్రంలో ఆహార శుద్ధి పథకాలు, ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన సమాచార ప్రదర్శికలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రచార చిత్రాలను నిరంతరం ప్రదర్శించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ముఖ్యంగా లక్షాధికారి దీదీలు ఈ కేంద్రాన్ని సందర్శించి, ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి విధానం-4.0 గురించి వివరాలు తెలుసుకున్నారు.

ఆహార శుద్ధి రంగంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు అందుబాటులో ఉన్న ప్రోత్సాహకాలు, ఆర్థిక సహాయ అవకాశాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా విధానానికి సంబంధించిన కరపత్రాలు, సమాచార పత్రాలను పంపిణీ చేశారు. మరింత మార్గదర్శకత్వం, సహాయం పొందేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సొసైటీ కార్యాలయాలు, అధికారుల సంప్రదింపు వివరాలను కూడా అందించారు.వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడించడం, స్థానికంగా ఉపాధి అవకాశాలను సృష్టించడం, ఆదాయాన్ని పెంచుకోవడం ద్వారా మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఆహార శుద్ధి పరిశ్రమలు దోహదపడతాయని ఈ కార్యక్రమంలో వివరించారు. ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలను వినియోగించుకొని కొత్త పరిశ్రమలను స్థాపించడంతో పాటు, ఇప్పటికే నిర్వహిస్తున్న వ్యాపారాలను విస్తరించుకునే అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి సొసైటీ వ్యవసాయ విభాగం నిర్వాహకుడు వై. శంకర్ నాయక్, ఎన్టీఆర్ జిల్లా ప్రాంతీయ నిర్వాహకురాలు పుష్ప పాల్గొని సమాచార కేంద్రం ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జాతీయ సారస్ ఆజీవిక మేళా-2026లో సొసైటీ పాల్గొనేందుకు అవసరమైన సహకారం, సమన్వయం, ఏర్పాట్లు కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి శాఖకు ఆంధ్రప్రదేశ్ ఆహార శుద్ధి సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కృతజ్ఞతలు తెలిపారు.

# చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్!

- ఒంటరి మహిళలే లక్ష్యంగా దోపిడీలు
- 13 కేసులు ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు
- రూ.57 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం
- మూడు మోటార్ సైకిళ్లు సీజ్
- పోలీసు బృందానికి రివార్డులు

**తిరుపతి క్రైమ్, ఆంధ్రప్రభ** : ఒంటరిగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నలుగురు నిందితులను తిరుపతి జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. తిరుపతి జిల్లా పరిధిలో ఇటీవల ఒంటరి మహిళల నుంచి బంగారు గొలుసులను అపహరిస్తున్న ఘటనలు పోలీసులకు సవాలుగా మారాయి. దీంతో ఎస్పీ సుబ్బరాయుడు తిరుచానూరు ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్‌తో పాటు క్రైమ్ సిబ్బందితో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు.

దర్యాప్తులో భాగంగా లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు తిరుచానూరు పోలీసులు సోమవారం ఉదయం దామినీడు వద్ద ముగ్గురు వ్యక్తులను అనుమానాస్పదంగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడినట్లు అంగీకరించారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను రేణిగుంటలో కుదువ వ్యాపారి వద్ద గుమాస్తాగా పనిచేస్తున్న మేకల కిశోర్ ఇంట్లో దాచిపెట్టినట్లు గుర్తించారు.

**పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం**

నిందితులు ఏర్పేడు మండలం రామాపురం గ్రామానికి చెందిన చల్ల రాజేష్ (26), మాధవమాల గ్రామానికి చెందిన చిట్టత్తూరు పవన్ కళ్యాణ్ అలియాస్ పవన్ (27), రేణిగుంట మండలం వెదల్లచెరువు గ్రామానికి చెందిన బొంద శివరామకృష్ణ అలియాస్ శివ (27), మేకల కిశోర్ (36)గా గుర్తించారు. వారి నుంచి సుమారు 352 గ్రాముల బరువున్న 12 బంగారు గొలుసులను, నేరాలకు ఉపయోగించిన మూడు మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాల విలువ సుమారు రూ.57 లక్షలుగా అంచనా వేశారు.

కేసులను సమర్థవంతంగా ఛేదించి నిందితులను అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు. ఈ కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషించిన చంద్రగిరి డీఎస్పీ జగదీష్ నాయక్, తిరుచానూరు ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్, ఎస్ఐలు సుధాకర్, ఈశ్వర్, సిద్ధారెడ్డి, రామచంద్రాపురం ఎస్ఐ భక్తవత్సలం, క్రైమ్ సిబ్బంది వీఎల్ఎన్ ప్రసాద్, ప్రభాకర్, షఫీ, ప్రసాద్‌లను ప్రశంసించి రివార్డులు అందజేశారు.

